# ఒనేసిపోరు నుండి ఆత్మీయ పాఠాలు

## వాక్యభాగములు

ఆసియలోని వారందరు నన్ను విడిచిపోయిరను సంగతి నీ వెరుగుదువు; వారిలో పుగెల్లు హెర్మొగెనే అనువారున్నారు. ప్రభువు ఒనేసిపోరు ఇంటి వారియందు కనికరము చూపును గాక. అతడు రోమాకు వచ్చినప్పుడు నా సంకెళ్ళను గూర్చి సిగ్గుపడక శ్రద్ధగా నన్ను వెదకి, కనుగొని, అనేక పర్యాయములు ఆదరించెను. మరియు అతడు ఎఫెసులో ఎంతగా ఉపచారము చేసెనో అది నీవు బాగుగా ఎరుగుదువు. ఆ దినమునందు అతడు ప్రభువువలన కనికరము పొందునట్లు అనుగ్రహించును గాక" (2 తిమోతి 1:15-18). "ప్రిస్కలకును అకులకును ఒనేసిపోరు ఇంటివారికిని నా వందనములు" (2తిమోతి 4:19).

ఒనేసిఫోరు పేరుకు అర్థాలు సేదదీర్చువాడు / ఆదరించువాడు / ప్రయోజనమును తీసుకొనివచ్చువాడు / లాభమును సమకూర్చువాడు. ఇతడు ఆసియాలోని ఎఫెసు పట్టణవాసి. ఇతని పేరు ఫిలేమోను దగ్గర పనిచేసిన ఒనేసిములా ఉంది. బైబిల్ నందు కొందరి పేర్లు ఎక్కువసార్లు కనిపిస్తుంది. ఒనేసిపోరు పేరు త్వరగా కనుగొనలేం. అలా అని అతనిలో వ్యతిరేక వైఖరి ఉందని అర్థంకాదు. రెండు సార్లే చూస్తాం.

పౌలు తిమోతికి వ్రాస్తూ ఆసియాలో అందరూ నన్ను విడిచిపోయారు. నీకు కూడా తెలుసు కదా తిమోతి అంటున్నాడు. ఈ ఒంటరితనం యేసు ప్రభువుకు తెలుసు, పౌలుగారికి తెలుసు "అప్పుడు వారందరు ఆయనను విడిచి పారిపోయిరి" (మార్కు 14:50) అన్నీ ఉన్నప్పుడు మనతో అందరు ఉంటారు కష్టంలో విడిచిపెట్టేస్తారు.

పౌలు మూడు మిషనరీ దండయాత్రలు చేసాడు. రెండవ దండయాత్రలో ఎఫెసు పట్టణానికి వెళ్ళాడు. పౌలు ఎఫెసు పట్టణంలో ఉన్నంతసేపు ఒనేసిపోరు ఇంట్లోనే ఉన్నాడు. మూడు సంవత్సరాలు అక్కడే ఉన్నాడు. అక్కడే సంఘం కట్టాడు. సంఘం కట్టడానికి ఒనేసిఫోరు కారణమయ్యాడు.

## 1. ఒనేసిపోరు రోమాకు వచ్చాడు. 2 తిమోతి 1:17

ఎఫెసు నుండి రోముకు 8176 కి.మీ. పౌలు అరెస్టు చేయబడ్డాడని ఒనేసిఫోరు విన్నప్పుడు కలతచెందాడు. ఒక గొప్ప దైవజనుడు బంధీయైజైలులో ఉంటే ఎలా తట్టుకోగలడు? కొందరు ఒనేసిపోరు తరచుగా వ్యాపారపు పనుల మీద రోమాకు వెళ్ళేవాడు అంటారు. ఆ రోజుల్లో రోమా పట్టణ జనాభా పది లక్షల కంటే (10,00,000) ఎక్కువ. చాలా దూరం ప్రయాణం చేసివచ్చాడు, తెగించి వచ్చాడు, సాహసం చేసి వచ్చాడు.

Source: Pas Abhisheck

తిమోతికి ఈ మాటలు ఎందుకు రాస్తున్నట్టు? తిమోతి నీ ముందు ఒనేసిఫోరు జీవితాన్ని ఉంచుతున్నాను. నీవు కూడా ఒనేసిపోరులా జీవించు అని అర్థంకాదా?మనకు కూడా ఒక సవాలు కాదా? క్రైస్తవులు ఒనేసిపోరు లక్షణాలు తెచ్చుకోవాలి. మన ప్రేమ మారకూడదు. మన భక్తి జీవితం దిగజారిపోకూడదు. మన సాహసం ధీటుగా ఉండాలి. ఎలాగైనా పౌలు గారిని చేరుకోవాలని, ఆయనకు పరిచర్య చేయాలని ఒనేసిపోరు ఆశ. మన ప్రేమ మారకూడదు. మన భక్తి జీవితం దిగజారిపోకూడదు. మన సాహసం ధీటుగా ఉండాలి.

## 2. ఒనేసిపోరు నా సంకెళ్ళను గూర్చి సిగ్గుపడలేదు 2 తిమోతి 1:17

నా సంకెళ్ళను గూర్చి సిగ్గుపడలేదనడంలో ఔచిత్యం ఏమిటి? సంకెళ్ళలో ఉన్న పౌలుని కనుగొనడం అంటే కత్తి మీద సాము ఎంతో నేర్పు, ఓర్పు, సహనం కావాలి. పోలీసులు నేరస్థుల చేతికి వేసే బేడీలు సంకెళ్ళు అంటారు. కొన్ని సందర్భాలలోచేతులకు సంకెళ్ళు వేస్తారు. మరికొన్నిసార్లు కాళ్ళకు కూడా సంకెళ్ళు వేస్తారు. ఉక్కు సంకెళ్ళు కూడా వేస్తారు. రోమా చెరసాలలో ఉన్నంత నిర్బంధం యింతా అంతా కాదు.

ఉదాహరణకు మన బంధువుల్లో ఎవరికైనా బేడీలు వేసి పోలీసులు తీసికొని వెళుతుంటే అయినవాళ్ళు సిగ్గుపడతాం. దేవునికోసం పౌలు సిగ్గుపడలేదు. గనుక పౌలుగారి కోసం నేను సిగ్గుపడను అనుకున్నాడు. “కాగా నావలన నైనంత మట్టుకు రోమాలోని మీకును సువార్త ప్రకటించుటకు సిద్ధముగా ఉన్నాను. సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను” (రోమా 1:15-16). రహస్యంగా వెంబడించేవాడు క్రైస్తవుడే కాదు. మనుషుల యెదుట మనము క్రీస్తును ఒప్పుకోవాలి (మత్తయి 10:32). ఆయన సేవను గూర్చి సిగ్గుపడకూడదు. ఆయన సేవకులను గూర్చి సిగ్గుపడకూడదు. ఈ దినాల్లో మన సంఘాల్లో ఒనేసిఫోర్లు కావాలి. ఏ స్థలాల్లోనైన ప్రభువును గూర్చి, ఆయన సువార్తను గూర్చి, సిగ్గుపడు తున్నామా? ఆయన సేవను గూర్చి సిగ్గుపడకూడదు. ఆయన సేవకులను గూర్చి సిగ్గుపడకూడదు. ఈ సంకెళ్ళు సంగతేంటి? కుడిచేతి మణికట్టు దగ్గర ఒక పొడవాటి సంకెళ్ళ గొలుసు కట్టేస్తారు. ఎడమ చేతి మణికట్టు దగ్గర మరొక గొలుసుతో కట్టేస్తారు. వాటి చివర్లు చాలా పెద్ద స్తంభానికి కట్టి పడేస్తారు. గనుక ఎవరైనా చూడ్డానికివస్తే బయటకు వెళ్ళవచ్చు. లోపలికి రావచ్చు. ఈ విధంగా ఉన్న పౌలును ఒనేసిఫోరు కనుగొన్నాడు. రోమాలో అనేక జైళ్ళున్నాయి. ఏ జైల్లో ఉన్నాడో నని ఒక దానివెంట మరొకదాన్ని వెతుక్కుంటూ దొరికేవరకు వెళ్ళి ఉంటాడు. "నేను... చెరసాలలో ఉంటిని నా యొద్దకు వచ్చితిరనిచెప్పును” (మత్తయి 25:36) అన్నాడు ప్రభువు.

Source: Pas Abhisheck

## 3. ఒనేసిఫోరు నన్ను శ్రద్ధగా వెతికి నన్ను కనుగొన్నాడు 2 తిమోతి 1:17

ఒనేసిఫోరు పౌలును వెదకడంలో చాలా గొప్ప కృషి చేసాడు. చెరసాలలో ఉన్న నేరస్తుణ్ణి వెదకడం అద్భుతం. ఒనేసిఫోరు పౌలును అంత శ్రద్ధగా వెదకడానికి కారణమేమిటి? ఈయనకు పౌలుగారితో పనేమిటి? ఆయనకు పరిచర్య చేద్దామని పౌలు అంటున్నాడు. దొరికే వరకు వెదికాడు. వెదకడం వేరు, శ్రద్ధగా వెదకడం వేరు. తప్పిపోయిన బిడ్డ ఆచూకి కోసం తల్లి వెదికినట్లుగా వెదికాడు ఒనేసిఫోరు. దాగి ఉన్న నిధిని వెదకినట్లుగా వెదికాడు. కనిపించడం లేదని వెదకడం మానేసి ఆశలు వదులుకోకూడదు. "వెదకుడి మీకు దొరకును... వెదకు వానికి దొరకును" (మత్తయి 7:7-8). మనం చేయాల్సిందల్లా శ్రద్ధగా వెదకడమే. మనం ప్రేమించేవాళ్ళు దొరకడం మనకుమహదానందం. నూతన నిబంధన కాలంలో ఖైదీలు ఆకలి చావులు పొందేవారు. వారు బ్రతకడానికి బంధువులు, స్నేహితుల సహాయంపై ఆధారపడేవారు. జైలులో ఉన్న క్రైస్తవుణ్ణి చూడడానికి మరో విశ్వాసి వెళ్ళడం చాలా ప్రమాదకరం. ఎందుకంటే ఆ విశ్వాసిని కూడ బంధించేవారు. అయినా ఒనేసిపోరు ఖైదులో ఉన్న పౌలుని విడిచిపెట్టలేదు.

## 4. ఒనేసిఫోరు అనేక పర్యాయాలు పరిచర్యచేసాడు 2 తిమోతి 1:18

పౌలుకు తరచుగా సేదదీర్చేవాడు. ఎఫెసు పట్టణంలో కూడా పరిచర్య చేసాడు. పరిచర్య లేక ఉపచారం అనగానే మనకు యేసుప్రభువు గుర్తుకొస్తాడు. "మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెనని"

(మార్కు 10:45). మనం పరిచర్య లక్షణం నేర్చుకుంటున్నామా? చేయూతనివ్వడం, ఆదరించడం, ప్రోత్సాహానివ్వడం క్రైస్తవ ధర్మం. స్పష్టంగా చెప్పాలంటే ఒనేసిఫోరు అతని కుటుంబం పౌలుకి క్రియాశీల మద్దతు యిచ్చారు. ఒనేసిపోరు అనే పేరుకు చాలా అర్థాలు చెప్పాను. సేదతీర్చువాడు ఆదరించువాడు / ప్రయోజనమును తీసికొనివచ్చువాడు. పౌలు అంటాడు కష్టకాలంలో నన్ను చాలా బాగా చూసాడు నేను చాలా రిఫ్రెష్, రికవరీ అయ్యాను అంటాడు.అనేకసార్లు ఆదరించాడు. అతడు చాలా ప్రయోజనకరమైనవాడు. ఎఫెసులో ఒనేసిఫోరు చేసిన పరిచర్యంతా తిమోతికి తెలుసు. ఒనేసిఫోరు, పౌలుకు చాలా విధేయుడుగా, విశ్వాసపాత్రుడుగా, సద్భక్తిగలవాడుగా ఉన్నాడు.

ఒనేసిఫోరు అవసరమైన సమయంలో పౌలుకు ఎక్కువగా సహకరించాడు. కాబట్టి మనకు సమయము దొరికినకొలది అందరి యెడలను, విశేషముగా విశ్వాస గృహమునకు చేరినవారి యెడలను మేలు చేయుదము" (గలతీయులకు 6:10).

Source: Pas Abhisheck

## 5. ఒనేసిఫోరు యింటివారియందు దేవుడు కనికరం చూపును

## 2తిమోతి1:16

ఈ ఉత్తరం వ్రాసి ముగించి తిమోతికి పంపేటప్పటికి ఒనేసిఫోరు మరణించాడని అర్ధం అవుతుంది. అతని యింటి వారిమీద ప్రభువు జాలి చూపును గాక. ఈ లోకం లోను, ఆ దినమందు అతడు ఆ కుటుంబం ప్రభువువల్ల కనికరం పొందుదురుగాకని ఈ కుటుంబానికి పౌలు శుభములు చెబుతున్నాడు, ప్రార్థిస్తున్నాడు.

పాఠకులారా! ఇతరుల విషయంలో జాలి చూపించకుండా, సాయం చేయకుండా ఉంటే దేవుడు మన విషయంలో జాలి చూపి సాయం చేయాలని ఆశించే హక్కు లేదు. “కనికరముగలవారు ధన్యులు. వారు కనికరము పొందుదురు” (మత్తయి 5:7). నిజమైన కనికరం ఎల్లప్పుడు కార్యరూపం దాలుస్తుంది. మనముకనికరం చూపకపోతే మనం కనికరం కలిగిలేమని అర్ధమౌతుంది. మంచి చేస్తే మంచి జరుగుతుంది, చెడు చేస్తే చెడు జరుగుతుందనే నియమం కాదు. దేవుని కనికరం వల్ల పాపవిముక్తి పొంది రక్షింపబడ్డవారు ఇతరుల పట్ల కనికరం చూపాలి.అలాంటివారికి వారి జీవిత కాలమంతా కృపాక్షేమములే వారి వెన్నంటి ఉంటాయి (కీర్తనలు 23:6). కనికరించడం అంటే జాలి చూపడం. కొందరు జాలి మాటలు కోటలు దాటతాయి, ఎదుటివారికి మాత్రం చేయి చాపరు “కనికరము చూపనివాడు కనికరములేని తీర్పు పొందును (యాకోబు 2:13). ఒనేసిఫోరు చేసిన పరిచర్యను దేవుడు మరచిపోయాడా? లేదు "మీరు చేసిన కార్యమును, మీరు పరిశుద్ధులకు ఉపచారము చేసి యింకను ఉపచారము చేయుచుండుట చేత తన నామమునుబట్టి చూపిన ప్రేమను మరచుటకు, దేవుడు అన్యాయస్థుడు కాడు" (హెబ్రీయులకు 6:10).ఒనేసిఫోరు, ఆయన కుటుంబం దేవుణ్ణి ప్రేమించారు. ఆయన కోసం పనిచేశారు దేవుని సేవకునికి ఎంతో సహాయం చేసారు. “ఏలాగనగా మీరు ఖైదులో ఉన్నవారిని కరుణించి, మీకు మరి శ్రేష్ఠమైనదియు స్థిరమైనదియునైనస్వాస్థ్యమున్నదని యెరిగి, మీ ఆస్తి కోలుపోవుటకు సంతోషముగా ఒప్పుకొంటిరి" (హెబ్రీయులకు 10:34). "దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును" (హెబ్రీయులకు 10:35).

5 సంఘాలు ఒనేసిఫోరు హతసాక్షి అయ్యాడని విశ్వసిస్తారు. ఎఫెసుకు సమీపంలోని పరియుమ్ (PARIUM) పట్టణ సముద్రతీరాన హెల్లాస్పాంట్ (Hellespont ) లో హతసాక్షి అయ్యాడని కేథలిక్స్ నమ్ముతారు. ఇది టర్కీకి 38 మైళ్ళ దూరంలో ఉంది. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 6న అతని మరణ దినాన్ని జ్ఞాపకం చేసుకుంటారు. ఓ తిమోతి ఒనేసిఫోరు యింటి వారికి నా శుభములు చెప్పు. భార్య, పిల్లల్ని ఆదరించవలసిన బాధ్యత తిమోతికి అప్పగిస్తున్నాడు.

Source: Pas Abhisheck